RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శనివారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 140 | ఏప్రిల్ 26, 2025 | వెల : రూ.3-00



పహల్గాంలో ఉగ్రదాడి అమానుషం

4లో..

# పాకిస్థానీలను పంపించేయండి

కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా

■ అన్ని రాష్ట్రాల సీఎంలకు ఆదేశాలు ■ పాక్‌లోని భారతీయులు వచ్చేయాలి ■ అడ్వయిజరీ జారీ చేసిన భారత విదేశాంగ శాఖ



**వేద న్యూస్, డెస్క్:**

ఏప్రిల్ 22న పహెల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు జరిపిన దాడిపై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో శుక్రవారం మాట్లాడారు. ఆయా రాష్ట్రాల్లో నివాసం ఉంటున్న పాకిస్థానీ జాతీయలను గుర్తించి తిరిగి వాళ్ల దేశానికి పంపించాలని ఆదేశించారు. వాళ్లు తిరిగి వెళ్లేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. గడువు తేదీ ముగిసే వరకు పాకిస్థాన్ జాతీయులు ఉండకుండా చూడాలని కోరారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి ఇవ్వాలని, అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. కాగా, ఇప్పటికే పాకిస్థాన్ పౌరులకు జారీ చేసిన వీసా సేవలను నిలిపివేసిన భారత్ ఈనెల 27 వరకూ అన్ని వీసాలు రద్దవుతాయని తెలిపింది. వీసాల గడువు ముగిసేలోగా పాక్ పౌరులంతా భారత్‌ను వీడి వెళ్లాలని చెప్పింది. అయితే, ఈ వీసాల రద్దు అంతుకుముందు పాకిస్థానీ హిందువులకు జారీ చేసిన వీసాలకు వర్తించదని కేంద్రం తెలిపింది. దీంతో



పలువురు పాక్ జాతీయులు అటారీ సరిహద్దు ద్వారా భారత్‌ను వీడి వెళ్లిపోతున్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాకిస్థాన్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశం కల్పించారు. ఈ పథకం కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. కానీ, మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఏప్రిల్ 29వ తేదీ వరకు గడువు ఉంది.

కాగా, పాక్ నుంచి కొత్త దరఖాస్తుదారులకు వీసా సర్వీసులను తక్షణమే నిలిపివేశామని విదేశాంగ శాఖ ఇప్పటికే వెల్లడించింది. దీంతోపాటు పాక్‌లో ఉన్న భారత జాతీయులు కూడా తిరిగి వచ్చేయాలని అడ్వయిజరీ జారీ చేసింది.

# ‘భూ భారతి’తో రైతులకు సకల ప్రయోజనాలు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



భూభారతి చట్టంతోనే రైతులకు సకల ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సామాన్యుల భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టం రూపొందించారని పేర్కొన్నారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలోని సల్కునూరు ఎక్స్ రోడ్ ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రైతులకు భూభారతి కొత్త ఆరోఓఆర్ చట్టం 2025 పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూభారతి చట్టంతో రైతులకు న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు.ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కారం అవుతాయని చెప్పారు. సామాన్య రైతులకు భూ సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న రైతులకు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన భూభారతి చట్టంలో సకల సౌకర్యాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ధరణితో గతంలో రైతులు భూ సమస్యలతో సతమతమయ్యారని అన్నారు.భూ సమస్యలు పరిష్కారం కోసం ఆఫీసులో చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడ్డారన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ ను ప్రవేశపెట్టి రైతులను అరిగోస పెట్టిందన్నారు. గత ప్రభుత్వం పాలనలో ధరణి వ్యవస్థని తీసుకువచ్చింది, ధరణి కాగితాలను బంగాళాఖాతంలో వేశామని ఎద్దేవ చేశారు. ప్రభుత్వం కొత్తగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నప్పటికీ చట్టంతో రైతులు సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని తెలిపారు. 14 నెలలు పాటు నిపుణులు కమిటీ వేసి భూభారతి చట్టం తీసుకువచ్చారని అన్నారు. త్వరలోనే గ్రామాల వారిగా గ్రామసభలు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని క్రమక్రమంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూ భారతి ద్వారా ప్రణాళిక బద్ధంగా భూ సమస్యలు పరిష్కారమవుతాయని త్వరలో జరగబోయే గ్రామ సభల ద్వారా చిన్న చిన్న సమస్యలు ఉంటే ఎక్కడికక్కడే పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. వేములపల్లి తహసిల్దార్ పుష్పలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ, ఎంపీడీవో శారదా దేవి,తహసిల్దార్ కోటేశ్వరి, ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, స్పందన రెడ్డి, ఎంపీపీ పుట్టల సునీత, వైస్ ఎంపీపీ పాదురి గోవర్ధని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలికాంతారెడ్డి,ప్రజా ప్రతినిధులు రావు ఎల్లారెడ్డి, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి,సతీష్ రెడ్డి,పిల్లల సందీప్ నాయుడు, ప్రవీణ్, సైదులు,నగేష్, వీరేందర్, సుధాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల వివరాలు ఇవ్వండి

**ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ సూచన మేరకు మండల కమిటీ పిలుపు**

**వేద న్యూస్, కమలాపూర్ :**

1969 నాటి తొలి తెలంగాణ ఉద్యమం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఉద్యమాలు చేసి కేసులు, జైలు శిక్ష అనుభవించిన ఉద్యమకారులు, ప్రాణాలు సైతం అర్పించి ఉద్యమంలో అమరులైన అమరవీరులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందజేయాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కమలాపూర్ మండల కమిటీ కోరింది. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఎఫ్ఐఆర్ నమోదయి కేసులు భరించిన ఉద్యమకారులు, జైలు శిక్ష అనుభవించిన ఉద్యమకారులకు, ఉద్యమంలో అమరులైన అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయడంలో వైఫల్యం చెందిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను, ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు తప్పకుండా న్యాయం చేస్తామని వారికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇల్లు లేని వారికి ఇల్లు కూడా కట్టించి ఇస్తామని, పెన్షన్స్ సౌకర్యం కూడా కల్పిస్తామని అలాగే ఉద్యమకారుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిందని దానికి తగ్గట్లుగా ఆ హామీలన్నిటిని వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మౌటం సంపత్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అసలైన ఉద్యమకారులను గుర్తించాలనే ఉద్దేశంతో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండలంలోని ఉద్యమకారుల వివరాలను సేకరిస్తున్నామని కావున ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు తమ పూర్తి బయోడేటాను సమర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల మండల ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్, రాష్ట్ర కో కన్వీనర్ మొకిడా ప్రసాద్, మండల కోశాధికారి తుమ్మ శోభన్ బాబు, గుండపు సంతోష్, రామస్వామి, కుక్కల రవీందర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

■ **మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణములోని రెడ్డికాలనీ నందు గల పార్టీ కార్యాలయం నందు భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ విజయవంతంపై మిర్యాలగూడ పట్టణ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశము నిర్వహించారు. ఈ సమావేశానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ 25వ వసంతములోకి అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీఅధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభను ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించడానికి సన్నద్ధమైన విషయం అవగతమేనని, అందులో భాగంగా మిర్యాలగూడ నుంచి పెద్దఎత్తున సభకు తరలి వెళ్ళి విజయవంతం చేయాలని క్యాడర్ కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో యడవెల్లి శ్రీనివాస రెడ్డి,అన్నబీమోజు నాగార్జున చారి,నల్లమోతు సిద్దార్థ, ఎండి.మాక్దూమ్ పాషా, మాజీద్,షెహనాజ్ బేగం, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,ఎండి.ఇలియాస్ ఖాన్,తలకొల శ్రీధర్ రెడ్డి,సాధినేని శ్రీనివాస్ రావు,కుందూరు శ్యామ్ సుందర రెడ్డి,దినేష్‌లతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.





# బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**వేద న్యూస్,మాడ్గులపల్లి:**

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్, మాడ్గులపల్లి మండల ఇన్చార్జీ సజ్జల నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీ కార్యవర్గం ఎంపికకై ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని

మిగతా 4వ పేజీలో..

# పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

■ **తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ స్టేట్ చైర్మన్ మారం జగదీశ్వర్**

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**



ఇప్పుడున్న ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూడు నెలల్లో పెండింగ్ బిల్లులను విడుదల చేస్తాం అని ఇచ్చిన హామీని ఇంతవరకు అమలు చేయలేదని తెలంగాణ జేఏసీ ఆల్ ఎంప్లాయ్ స్టేట్ చైర్మన్ మారం జగదీశ్వర్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం సెవెన్ స్టార్ హెూటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు ప్రభుత్వంలో ఉన్న పెండింగ్ బిల్లులను, వచ్చే డిఎల్, పిఆర్సి కమిటీ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని రద్దు చేస్తామని అన్నారని, ప్రభుత్వం వచ్చి 15 నెలలు అవుతున్న ఇంతవరకు పట్టించుకోవడంలేదని వారు తెలిపారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వేరే రాష్ట్రాలలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేశారని ప్రభుత్వానికి గుర్తు చేశారు. రూ.7.5 లక్షల కోట్ల అప్పు ఉంది అని చెప్పినప్పుడు మేము 15 నెలలు వేచి చూసి ఇప్పుడు మేము ప్రభుత్వాన్ని అడుగుతున్నామని అన్నారు.ఇప్పుడు రూ.8 వేల కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయని చెబుతున్నారన్నారు. మళ్లీ ప్రతినెల రూ.500 కోట్ల బిల్లు పెండింగ్లో ఉంటాయని ఇలా పోతూ పోతూ ఉంటే ప్రభుత్వం పెండింగ్ బిల్లులను ఎక్కువై చెల్లించలేని పరిస్థితిలో ఉంటుందని తెలిపారు. మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము మీరు ఉచితాలు ఇవ్వండి మాకు సంబంధం లేదు మా పెండింగ్లో ఉన్న బిల్లులను పి ఆర్ సి ఇచ్చిన తర్వాత మా బిల్లులు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు. మా ఉద్యోగులకు లక్షల లక్షలు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. హెల్త్ కార్డుల గురించి కూడా ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోవడంలేదని తెలిపారు.భారతదేశంలో తెలంగాణను నెంబర్ వన్ స్థానంలో మేము ఉంచుతామని మా బాధ్యతను

మిగతా 4వ పేజీలో..



# రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**వేద న్యూస్, శాయంపేట:**

భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, మాజీ ఎంపీటీసీ గడిపే విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ పిలుపునిచ్చారు. గండ్ర దంపతుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గాదె రాజేందర్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఎల్కుతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ బహిరంగ సభకు ప్రజలు, యువతి యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ధైనంపల్లి కరుణ్ బాబు, రంగు మహేందర్, ధైనంపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలి





**వేద న్యూస్,వేములపల్లి:**

బీఆర్ఎస్ 25 వసంతాల రజతోత్సవ సభ కు పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు మిర్యాలగూడ మాజీ శాసన సభ్యుడు నల్లమోతు భాస్కర్ రావు నాయకత్వంలో అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని మాడ్గులపల్లి ఎంపీపీ మాజీ కో- అప్షన్ మెంబర్ షేక్ మౌలాలి, సల్కునూరు సహకార సంఘం సొసైటీ డైరెక్టర్ పల్ల భిక్షంలు కోరారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశలో మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి మోసపోయామనే భావన కలిగిన ప్రజలు ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రతి పల్లె, గడప నుంచి ఒక్కొక్కరు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్నారన్నారని తెలిపారు. ఉమ్మడి వేములపల్లి మండలంలోని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు 27 న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. రజతోత్సవ సభలో తెలంగాణ జాతిపిత బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ చేసే ప్రసంగం కోసం యావత్ రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు.

## సీసీ కెమెరాలతో భద్రత



**వేద న్యూస్, దామరచర్ల :**

దామచర్ల మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ నందు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో సీసీ కెమెరాల యొక్క ప్రాముఖ్యత గురించి సమావేశం నిర్వహించడం జరిగింది.సీసీ కెమెరాలు నిఘ పటిష్టమైనదని,వాటిపై అవగాహన కలిగిస్తూ వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ రకాల వ్యాపారస్తులకు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పి రాజశేఖర్ రాజు, సీఐ నాగదుర్గప్రసాద్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామరచర్ల మండల కేంద్రము చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నటు వంటి మండలము అని, ముఖ్యంగా చుట్టుప్రక్కల సిమెంట్ కర్మాగారాలు వీటితోపాటు నూతనంగా మొదలైనటువంటి యాదాద్రి పవర్ ప్లాంట్ వంటి పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ ఉండటం వలన ఇక్కడికి దేశ నలువైపుల నుంచి అనగా చత్తీస్ గడ్,బీహార్, రాజస్థాన్,గుజరాత్,ఇంకా నలుమూల నుండి కార్మికులు, వస్తుండడంతో,సంఘవిద్రోహ కార్యఫలాపాలు జరగడానికి ఎక్కువ అవకాశం ఉన్నందున, అలాంటి సంఘవిద్రోహశక్తులను గుర్తించడానికి వీలుగా సీసీ కెమెరాల ప్రాముఖ్యత ఎంతో ఉంటుందని తెలియజేశారు. కాబట్టి వీలైనంతవరకు సీసీ కెమెరాలు ప్రతి గృహాలు,షాపుల ముందు,వ్యాపార సముదాయాలలో,ఆఫీసులలో వాడాలని తెలియజేశారు.

## అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు

- రెవెన్యూమంత్రి పేరిట వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్
- రాష్ట్ర మంత్రి పొంగులేటి హెచ్చరిక

**వేద న్యూస్, హైదరాబాద్ :**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ (పిఎ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి (వయస్సు 34), మచ్చ సురేష్ (వయస్సు 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రి పిఎలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుండి తన పిఎలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072.... 040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వాహన దారుల సౌలభ్యం కోసం నీడతెరల ఏర్పాటు


**వేద న్యూస్, హన్మకొండ :**



వాహన దారుల సౌలభ్యం కోసం నీడతెరల ఏర్పాటు చేస్తున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. హన్మకొండ పరిధి అదాలత్ సిగ్నల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నీడ తెరలను మేయర్ శుక్రవారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రతి రోజు ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయి కి చేరుతున్న క్రమం లో నగర పరిధి లోని హన్మకొండ వరంగల్ ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్లలో వాహన దారులకు ఎండ నుండి ఉపశమనం కోసం సిగ్నల్ పాయింట్స్ వద్ద రెడ్ సిగ్నల్ పడినపుడు నిరీక్షించాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. ఎండ తీవ్రతల నేపథ్యంలో రక్షణ కోసం జీ డబ్ల్యూ ఏం సి తరపున నీడ తెర లను ఏర్పాటు చేస్తున్నామని హన్మకొండ ప్రాంతం లోని ప్రధాన కూడళ్లు ఐన అదాలత్ జంక్షన్ పోలీస్ హెడ్ క్వార్టర్ జంక్షన్ అశోక జంక్షన్ ములుగు రోడ్ జంక్షన్ కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ తో పాటు వరంగల్ ప్రాంతం లో పోచమ్మ మైదాన్ కాశీబుగ్గ, పోస్టాఫీస్ జంక్షన్ మరియు అవసరం మేరకు ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈఈ రవి కుమార్, డిఈలు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, ఏఈ హరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత


**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



మిర్యాలగూడ మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణా దందాకు అడ్డు అదుపు లేకుండా పోయింది.అక్రమ ఇసుక రవాణా చేసే పలు ట్రాక్టర్లను కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్న కానీ అక్రమార్కులకు భయం లేకుండా పోయింది. అలాంటి సంఘటన తడకమళ్ళ గ్రామ శివారులో శుక్రవారం జరిగింది.అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు తక్కెళ్ళపాడు గ్రామ శివారులోని మూసి వద్దకు మిర్యాలగూడ రూరల్ పోలీసులు వెళ్లగా అక్కడ నాలుగు ట్రాక్టర్లు ఇసుక నింపుతుండగా,పోలీస్ లు అక్కడికి చేరగానే వారిని చూసి మూడు ట్రాక్టర్ల యజమానులు ట్రాలీలను అక్కడే వదిలి ట్రాక్టర్ ఇంజన్ల తో పాటుగా పారిపోయారు.అట్టి ట్రాక్టర్ యాజమానుల వివరాలు రూరల్ పోలీసులు తెలుసుకొనగా నేరేడుచర్ల మండల దాసారం గ్రామానికి చెందిన జనార్ధన్,ఎస్ కె సైదులు,నరేందర్ అని తెలిసినది అని ఆ ట్రాక్టర్ల ట్రాలీ లను పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమార్కులు ఎంతటి వారైనా శిక్ష నుంచి తప్పించుకోలేరని,ఇసుక దందాపై ఉక్కు పాదం మోపుతామని ఆయన అన్నారు.

## మృదుల కిడ్స్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**వేద న్యూస్, జనగామ :**



జనగామ పట్టణంలోని మృదులా కిడ్స్ స్కూల్ లో శుక్రవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ విద్యా సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్నామని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ తడకపల్లి సునీత మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు ఉన్నత విద్యలో జరిగే సన్మానాలు,సత్కారాల గురించి తెలియపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియపరిచారు. తద్వారా విద్యార్థులకు ఉన్నత విద్య పట్ల ఉత్సాహం కలిగి ఆసక్తి కనబరిచి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు కూడా తమ పిల్లల యొక్క విద్య పట్ల ఆసక్తి పెరిగి తమ పిల్లలపై శ్రద్ధ చూపుతారని తెలియజేశారు. ఈ యొక్క గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించడం ద్వారా ఇటు విద్యార్థులు, అటు విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య పట్ల ఆసక్తి కనబరుస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్యలో, మంచి విద్యా ప్రమాణాలతో పురోగతి చెందడానికి అవకాశాలు ఉన్నాయన్నారు.అనంతరం విద్యార్థులకు విద్యా పత్రాలను అందించారు. విద్యార్థులు ప్రత్యేక దుస్తుల్లో ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బైపిసిలో ప్రతిభ కనబరిచిన రుష్ధ ఆఫీఫా

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**




మెట్ పల్లి పట్టణానికి చెందిన రుష్ధ ఆఫీఫ. షేక్ సాజిద్, ఫాతిమా ల కూతురు రాష్ట్రంలో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ 1000/ 983 8వ స్టేట్ రాంక్ సాధించడంతో రుష్ధ ఆసిఫాను శుక్రవారం వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ ఘనంగా సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అందే మారుతి, బాపూజీ, నాయకులు షేక్ అహ్మద్, కోరే రాజ్ కుమార్, సాజిద్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## పిట్ట కొంచెం కూత ఘనం



**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**

ఉప్పల్ కేంద్రీయ విద్యాలయాలో మూడవ తరగతి చదువుతున్న మామిడాల సాయి ప్రశస్థి పిట్ట కొంచెం కూత ఘనం అనే సామెత అక్షరాల సరిపోతుంది. సీసీఎంబి ఉద్యోగి మామిడాల శ్రీకాంత్, భవ్య, కూతురు కేంద్రీయ విద్యాలయ ఉప్పల్ 2 మూడో తరగతి చదువుతుంది కేవలం నాట్య కళలోనే కాక అద్భుతంగా బొమ్మలు గీయగలదు. చదువులో కూడామంచి ర్యాంకులు సాధిస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటుంది. తాజాగా కేంద్రీయ విద్యాలయ ఉప్పల్ 2 లో మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న నేపథ్యంలో జతి స్వరం అంశంపై మామిడాల సాయి ప్రశస్థి చేసిన కూచిపూడి నృత్యం పలువురి ప్రశంసలు అందుకోవడమే కాక ప్రేక్షకుల కరతాళ ధ్వనులు అందుకుంది. నాట్య గురువు నటరాజ డాన్స్ అకాడమీ గురువు అనిత వద్ద సాయి ప్రశస్థి శిక్షణ పొందుతూ ఉంది.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు పిచ్చయ్యకు ఆహ్వానం

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**



ఖమ్మం జిల్లా కాకర్లపల్లి లో నివాసం ఉంటున్న పల్లం పిచ్చయ్య తెలుగు భాష పై అమితమైన మక్కువతో కవితలు రాయడమే కాక అద్భుతమైన చిత్రాలు గీయడంలో అంద వేసిన చెయ్యి ఆయనది. ఈ నేపథ్యంలో వచ్చే నెల 10 11వ తేదీలలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరులో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు పల్లం పిచ్చయ్యకు ఆహ్వానం అందింది. శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు సీఈవో రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార గ్రహీత కళా రత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ కొల్లి రమావతి జాతీయ అధ్యక్షరాలు జి ఈశ్వరి భూషణం సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డి పార్థసారథి పంపిన ఆత్మీయ ఆహ్వానం గురువారం పిచ్చయ్యకు అందింది. తెలుగు భాషా వికాసానికి నిరంతరం కృషి చేస్తూ సాహిత్య ప్రతిఫలం మెరుగుపరుచుకుంటూ వస్తున్న ఆయన రచించిన ఎన్నో కవితలు ఎన్నో సన్మానాలు పత్రికలలో ప్రచురణ అవ్వడమే కాక పలువురి ప్రశంసలు అందుకున్నాయి. పల్లం పిచ్చయ్యకు శ్రీశ్రీ కళావేదిక జాతీయ సాహితీ పట్టాభిషేక మహోత్సవాలకు అవకాశం కల్పించినందుకు ఆయన జాతీయ కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి సృజన సాహితీ సమాఖ్య సభ్యులు పల్లం పిచ్చయ్యను సృజన సాహితీ సమాఖ్య నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు బొల్లెపల్లి మధుసూదన రాజు విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు గట్టే వాసు లైవ్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు గంద్ర కిషోర్ కుమార్ రెడ్డి నవరస కళాపరిషత్ నిర్వాహకులు గాదిరెడ్డి రాంబాబు రెడ్డి కట్టా శ్రీనివాసరావు ఉపాధ్యాయులు అమృత వర్షిని జయరాజు ఉపాధ్యాయులు కవి లాయర్ తేళ్ళురి ఆడమ్స్ బత్రా శీను అగ్రో నరసింహారావు ఈ సందర్భంగా పిచ్చయ్యను అభినందించినట్లు ఆయన తెలిపారు.

## 12 రోజులుగా..నిరహార దీక్ష



-పట్టించుకోని అధికారులు, పాలకులు..?

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

జర్నలిస్టుల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తమకు తక్షణమే కేటాయించాలని పన్నెండు రోజులుగా వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు నిరాహార దీక్ష చేపట్టారు. శుక్రవారం 12వ రోజుకు చేరుకున్న నిరాహార దీక్షకు పలువురు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ తమకు డబుల్ బెడ్ రూములు కేటాయించే వరకు తమ దీక్షను కొనసాగిస్తూనే ఉంటామని తెలిపారు. న్యాయం జరగడానికి కొంత ఆలస్యం అయినప్పటికీ తాము డబుల్ బెడ్ రూములు సాధించే తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

# భూ భారతి చట్టం రైతులకి వరం

**- భూ సమస్యల కొరకు ఉచితంగా న్యాయ సహాయం - వారసత్వ భూముల పట్టా మార్పిడికి క్షేత్ర స్థాయి విచారణ - కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :

భూ సమస్య ల పరిష్కారం కొరకు రైతులకి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అందజేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం -2025 అవగాహన సదస్సు ను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని వైఫల్యాలను గుర్తించి ఎలా పరిష్కారం చేయాలో తెలంగాణ ప్రభుత్వం అలోచించి ముఖ్యమంత్రి ధరణి పై కమిటీ వేసి 18 రాష్ట్రాలలో పరిశీలించి నిపుణులు, రిటైర్డ్ రెవిన్యూ అధికారులు, మేధావులు, సలహాలు సూచనలు తీసుకొని ముసాయిదాను తయారుచేపించి పబ్లిక్ డోమైన్ లో పెట్టి ప్రజల నుండి అభిప్రాయాలు, సూచనలు సేకరించి అద్భుతమైన భూ భారతి చట్టం రూపొధించి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రియల్ 14 రోజున భూ భారతి చట్టం ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించి 4 మండలాలో పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టడం జరిగిందని, తదుపరి జిల్లాకి ఒక్క మండలం లో అమలు చేసి ఇంకా ఏమైనా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయో గుర్తించి భూ భారతి పోర్టల్ లో తగు మార్పులు చేసి తర్వాత జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అమలు చేయటం జరుగుతుందని తెలిపారు.గతంలో గ్రామ స్థాయి లో భూ సమస్యలను పరిష్కరించేందుకు వి ఆర్ ఓ, వి ఆర్ ఎ లు ఉండే వారని ధరణి చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత వి ఆర్ ఓ వ్యవస్థ రద్దు కావటంతో ఆ రోజు నుండి నాలుగున్నర సంవత్సరాలుగా రైతులు భూ సమస్యలకి ఎవరికీ చెప్పాలో తెలియక తహసీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ తిరిగితే మా దగ్గర అధికారాలు లేవని కలెక్టర్ దగ్గరికి వెళ్ళాలి అని చెప్పేవారని మారుమూల ప్రాంతం నుండి సూర్యాపేటకి రావాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలియజేశారు. భూ భారతి చట్టం అమలులోకి రాగానే వెంటనే భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు రూల్స్ తయారు చేసారని రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు అధికారాలు వికేంద్రికరణ చేస్తూ ప్రతి గ్రామానికి గ్రామ పాలనాధికారులను నియమించటం జరుగుతుందని తెలిపారు.పాత పాస్ పుస్తకం లో భూమి ఉన్నవారికి, విస్తీర్ణం మొత్తం నమోదు కానీ వారు భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారం అయి వారి పేర్లు రికార్డులలో నమోదు చేసి పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు.రైతులు వ్యవసాయం గురించి ఆలోచించాలి కానీ భూమి హక్కులు గురించి ఆలోచించ కూడదు అని ప్రభుత్వం అన్ని భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం రూపకల్పన చేసారని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి రైతులకి వరం లాంటిది అని పేర్కొన్నారు.ఒక తెల్ల కాగితం ద్వారా పెద్ద మనుషుల మధ్య కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధికరణ చేయుటకి సాదాబైనామా ద్వారా 2020 లో దరఖాస్తులు స్వీకరించారు కానీ ధరణి చట్టం వల్ల అమలు కాలేదు.ఇప్పుడు భూ భారతి ద్వారా సాదాబైనామా ధరఖాస్తులు ఆర్డీఓ క్షేత్ర స్థాయి లో పరిశీలించి న్యాయమైన వాటిని క్రమబద్ధికరించి పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తారని తెలిపారు.ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అసైన్మెంట్ కమిటీ లు వేసి రక్షించటం జరుగుతుందని తెలిపారు.

ధరణిలో ఒకరి భూమిపై కోర్ట్ కేసు ఉంటే ఆ సర్వే నెంబర్ అంత నిషేధిత జాబితాలో బ్లాక్ చేయటం జరిగిందని భూ భారతి లో మాత్రం కోర్ట్ వివాదం ఉన్న భూమి మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచటం జరుగుతుందని తెలిపారు.వారసత్వం భూములు పట్టా మార్పిడి చేసేటప్పుడు కొంత మంది వారసులు మాత్రమే వచ్చి భూమిని పట్టా చేపించుకునే వాళ్లు అని తర్వాత మిగిలిన వారసులు వచ్చి మాకు తెలీయకుండా కొంతమంది మాత్రమే పట్టా చేపించుకున్నారని పిర్యాదు చేస్తే మా పరిధిలో లేదు కోర్ట్ ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ లు చెప్పేవారు అని కానీ భూ భారతి ద్వారా తహసీల్దార్ వద్ద ఏమైనా తప్పు జరిగితే ఆర్డీఓ కి, ఆర్డీఓ వద్ద తప్పు జరిగితే కలెక్టర్ కి అప్పీల్ చేసేలా రెండు అంచెలా అప్పీల్ వ్యవస్థను భూ భారతిలో పొందుపర్చారని అన్నారు.రైతులకి పాస్ బుక్స్ ఉంటేనే సంతోషం అని భూ భారతి అమలు తర్వాత రెవిన్యూ బృందాలు గ్రామాల వారీగా భూ సమస్యలు పరిశీలించి రైతులకి మేలు జరిగేలా పాస్ పుస్తకాలు జారీ చేయటం జరుగుతుందని తెలిపారు.సమావేశం కి వచ్చిన ప్రతి ఒక్కరు భూ భారతి చట్టం గురించి తెలియని ప్రజలకి చెప్పాలని సూచించారు.అనంతరం అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి భూ సమస్యలు పరిష్కరించేందుకు సరళంగా, సులభంగా అర్థం అయ్యేలా భూ భారతి చట్టం రూపొందించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ధరణి అమలు తర్వాత వి ఆర్ ఓ, విఆర్ఎ లు రద్దు కావటం, తహసీల్దార్ లకి అధికారాలు లేకపోవటంతో చిన్న చిన్న సమస్యలు ఎవరికీ చెప్పాలో తెలియక రైతులు చాలా ఇబ్బంది పడ్డారని , ప్రతి చిన్న సమస్యకి సూర్యాపేట వచ్చి పిర్యాదు చేయాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలిపారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు జిల్లాలో 279 మంది గ్రామపాలనాధికారులు రాబోతున్నారని సమస్యలు గ్రామ స్థాయి లోనే పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయగానే సర్వే మ్యాప్ ని పాస్ పుస్తకంలో ప్రింట్ ఇస్తారని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించేలా జూనియర్ అసిస్టెంట్ నుండి కలెక్టర్ వరకు రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో శిక్షణ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ పిపిటి ద్వారా భూ భారతి చట్టంను రైతులకి క్లుప్తంగా సెక్షన్ ల వారీగా వివరించారు.నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.నీలం శైలజ భర్త లింగయ్య ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి పునాది పూర్తి అవ్వగానే లక్ష రూపాయలు అకౌంట్ లో పడినాయా అని అడగగా లక్ష రూపాయలు వచ్చాయని సంతోషంగా కలెక్టర్ కి తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ సూర్యనారాయణ, మండల స్పెషల్ అధికారి సతీష్ కుమార్, తహసీల్దార్ సరిత,ఎంపిడిఓ సంజీవ య్య,మార్కెటింగ్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ,ఎడిఎ యల్లయ్య,పిఎసి ఎస్ చైర్మన్లు కొల్లు రామారావు, రాజేష్, ,పంచాయతీ కార్యదర్శిలు ఉమరాణి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## యువనేత నరేశ్‌కు కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు



**వేద న్యూస్, వరంగల్:**

కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు, యువనేత నరేశ్ మైనాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ ద్వారా ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేశ్ హైదరాబాద్‌లోని కేటీఆర్ నివాసానికి వెళ్లి మాజీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వచనాలు పొందారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను ప్రతి కార్యకర్త తీసుకోవాలని, కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ ప్రభుత్వ ఏర్పాటుకు నేతలు, కార్యకర్తలంతా పాటుపడాలని కేటీఆర్ సూచించినట్టు నరేశ్ వెల్లడించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా ఉండాలని, కేవలం రాజకీయ ప్రయోజనాలతో కాదు.. ప్రజల పక్షాన నిలవాలన్నదే బీఆర్ఎస్ ఉద్దేశం అని కేటీఆర్ చెప్పారని తెలిపారు.

## అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయండి



**- బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులు ఆదేశించారు. బల్దియా పరిధి 34 డివిజన్ శివనగర్ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును కమిషనర్ శుక్రవారం పరిశీలించారు. భూమి విస్తీర్ణం 60 గజాలకు మించకుండా ఉండరాదని గతంలో బేస్మెంట్, పిల్లర్స్ కట్టిన వారు ఇందిరమ్మ పథకానికి అర్హులుకారనే విషయాన్ని గుర్తించాలనీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నకు ఎంపికైనవారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ప్రొసీడింగ్స్ అందిన తర్వాతే నూతన ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకుని ప్రారంభించాలని అన్నారు. ఇళ్ల నమోదుకు ప్రభుత్వం రూపొందించిన పోర్టల్ లో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు, నమోదు.చేసిన సమాచారాన్ని (డేటా) కమిషనర్ భౌతికం గా పరిశీలించారు. ఇళ్ల కేటాయింపుకు అర్హులేనా కదా అన్న విషయాన్ని డేటా ఆధారం గా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధల మేరకు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతో జరగాలన్నారు. వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో 24 డివిజన్లకు 24 మంది వెరిఫికేషన్ ఆఫీసర్లను వారికి సహకారం అందించడానికి వార్డు ఆఫీసర్లను కేటాయించడం జరిగిందని కొనసాగుతున్న సర్వే ప్రక్రియను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, రెవెన్యూ అధికారి శేహజాది బేగం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోహైల్, వార్డు ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్..!

- **అంబేద్కర్ పట్ల మొసలి కన్నీరు కార్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ**
- **అంబేద్కర్ ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన**
- **టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, మాజీ మంత్రి విజయరామారావు, బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**

**వేద న్యూస్, వరంగల్ జిల్లా :**

భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బన్న ప్రభాకర్ అధ్యక్షతన సుస్మిత గార్డెన్స్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సదస్సు (సెమినార్) లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, మాజీ మంత్రి గుండె విజయ రామారావు, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్ లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అంబేద్కర్ కలలు కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తున్నారని, భారతదేశానికి రాజ్యాంగం అందించినవారు బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. సమాజంలో సమన్యాయం ఉండాలి సమాన హక్కులు సర్వ సమాజానికి చెందాలి ఆలోచనతో రాజ్యాంగాన్ని రాయడం జరిగినదన్నారు. ఇప్పుడు కూడా ఆగ్రవర్ణాల పెద్దరికంలో సమాజం మొలుగుతున్నది.

ప్రతి వర్గానికి ప్రతి వ్యక్తికి సమాన హక్కులు వచ్చేవరకు పోరాడడమే అంబేద్కర్ గారి ఆశయం అంబేద్కర్ అంటే జయంతికి వర్ధంతికి దండలు వేయడం కాదు ప్రతిరోజు అంబేద్కర్ ఆశయాల కోసం పోరాటం చేయాలన్నారు. అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరం పోరాడాలి అని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణికి బిల్లులు పింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆరోపించారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోంది. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మ్ ను రాష్ట్రపతి చేసింది. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసింది. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించింది. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసింది. అంబేద్కర్ గారు కలలు కన్న సమానత్వంతో కూడిన అభివృద్ధి దిశగా నరేంద్ర మోదీ అనునిత్యం పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ఇన్చార్జి రామిండ్ల బాబురావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, బిజెపి సీనియర్ నాయకులు జన్ను ఆరోగ్యం, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, టి అంబేద్కర్, వర్ధన్నపేట వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, బిజెపి జిల్లా పదాధికారులు, మోర్చా పదాధికారులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



# భూములు కోల్పోయిన రైతుల ఆర్బిట్రేషన్ పూర్తి

**వేద న్యూస్, వరంగల్ :**

వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో శుక్రవారం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భూములు కోల్పోయిన గీసుకొండ మండలం బొడ్డు చింతలపల్లి గ్రామ రైతులతో జిల్లా కలెక్టరేట్ మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో ఆర్బిట్రేషన్ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ జిల్లా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతుల ఆర్బిట్రేషన్ పూర్తయిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ ఆర్బిట్రేషన్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, గీసుకొండ తాసిల్దార్ రియాజుద్దీన్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాలపై అవగాహన

**వేద న్యూస్, వరంగల్ :**



కేసముద్రం మున్సిపాలిటీ పరిధి బ్రహ్మంగారి గుడి తండాలోని అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం కిషోర బాలికలకు బాల్యవివాహాలు,పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఐసీపీఎస్ నరేష్ మాట్లాడుతూ పోక్సో చట్టం,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించడం జరిగింది.ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్.విజయ మాట్లాడుతూ అమ్మాయిలు,అబ్బాయిల పెళ్లి వయస్సు,బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు.ఈ కార్యక్రమంలో యుక్త వయస్సు బాలికలు,తల్లులు,అంగన్ వాడీ టీచర్స్ బి. జ్యోతి,ఈ. రాజమణి,జె.లలిత, ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్

శనివారం ఏప్రిల్ 26, 2025



## స్టూడెంట్స్‌కు స్టడి టెబుల్స్ అందజేత

**వేద న్యూస్,ఎన్టీపీసీ జ్యోతి నగర్:**

రామగుండం ఎన్టీపీసీ టౌన్ షిప్ లోని గవర్నమెంట్ స్కూల్లో చదివే స్టూడెంట్స్ కు విద్యా విహర్ దీప్తీ మహిళా సమితి వారు వారి ఆఫీసులో శుక్రవారం స్టడీ టెబుల్స్ అందజేశారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ..దీప్తి మహిళ సమితి ఆధ్వర్యంలో ఎన్నో వెల్ఫర్ కార్యక్రమాలు చేస్తుమన్నారు.స్టూడెంట్స్ టెబుల్స్‌పై బుక్స్ పెట్టుకొని చదువుకోవాడానికి ఉపయోగపడతాయని 26 మంది స్టూడెంట్స్‌కు స్టడి టెబుల్స్ అందజేశమన్నారు. 16 మందికి వయోజన విద్యను అందిస్తుమన్నారు. కార్యక్రమంలో డిఎంఎస్ మెంబర్స్, టీచర్స్ తది తరులు ఉన్నారు.




## సర్కారు బడికి అడ్మిషన్లు ప్రారంభం

**వేద న్యూస్, కోదాడ :**

కోదాడ పట్టణంలో పీఎంసీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనాయి. శుక్రవారం నాడు ప్రైవేటు పాఠశాలల నుండి వచ్చిన శ్రీరాముల వీర వెంకట మోక్షిత్ చారి తండ్రి నాగ చారి, నయా నగర్ కోదాడ విద్యార్థికి 2025-26 విద్యా సంవత్సరంనకు ఆరవ తరగతి ఇంగ్లీష్ మీడియంలోకి అడ్మిషన్ ఇవ్వడం జరిగింది. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి.మార్కండేయ మాట్లాడుతూ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో కో ఎడ్యుకేషన్ తెలుగు ఇంగ్లీష్ మీడియం నాణ్యమైన విద్య పిల్లలకు కావాల్సిన మౌలిక వసతులు కలిగి అర్హత అనుభవం అంకితభావంగల ఉపాధ్యాయులతో బోధన జరుగుతున్నది. చదువుతోపాటు సంస్కారం మీద దృష్టి పెడుతున్నాము. పాఠశాలకు రండి చూడండి పరిశీలించండి నమ్మకంతో పిల్లల్ని చేర్పించండి అని తల్లిదండ్రులను కోరారు. ఉపాధ్యాయులు ఎస్.కె ఖాజామీయా,వేణు కుమార్, శ్రీనివాస్,బడుగుల సైదులు,సురేష్,సందీప్ రెడ్డి, జానీ,విజయ పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం లక్ష్మీ పురం గ్రామంలో శుక్రవారం రోజు నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ భూములను కేటాయించి వారికి భూమి పట్టాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో పాటు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ లు పాల్గొని లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు నా సర్వీస్‌లో ఇలా నిరుప యోగంగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి నిరుపేదలకు అందించిన ఎమ్మెల్యేను చూడటం ఇదే మొదటి సారి అని ఎమ్మెల్యే బిఎల్ఆర్‌ని అభినందించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ లక్ష్మీపురం రుద్రారం గ్రామంలోని సర్వే నెంబర్ 437లో గల ప్రభుత్వ భూమిని చదును చేశామని,రాళ్లు మరియు రప్పలు తొలగించి ఇళ్ల స్థలాలుగా ఏర్పాటు చేసి గ్రామానికి చెందిన, అర్హత కలిగిన 60 మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి పట్టాలను అందజేయడం జరిగిందని. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ భూమి పట్టాలు పొందిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద లక్ష్మీపురం గ్రామంలోని అర్హులకు ఇల్లు లేని ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూర్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు తోబాటు పలువురు అధికారులు,కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సాగర్‌ను సందర్శించిన కేఆర్ఎంబీ చైర్మన్

**వేద న్యూస్, నాగార్జునసాగర్:**

ప్రపంచ పర్యాటక కేంద్రమైన నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌ను గురువారం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(కేఆర్ఎంబీ) చైర్మన్ అతుల్ జైన్ సతీసమేతంగా సందర్శించారు. ఉదయం విజయవిహార్ అతిథి గృహానికి చేరుకున్న ఆయనకు నీటిపారుదల శాఖ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం హిల్‌కాలనీలోని బుద్ధవనం ప్రాజెక్టును సందర్శించారు. అక్కడ బుద్ధుడి పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈవో శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనం విశేషాలను వివరించారు. పర్యాటకశాఖ లాంచీలో జలాశయంలోని నాగార్జున కొండకు చేరుకుని మ్యూజియం, సింహాళీయం, బౌద్ధమత స్తూపాలను, నమూనాలను తిలకించారు. ఆ తర్వాత సాగర్ ప్రధాన డ్యాం, ప్రధాన జలవిద్యుత్ కేంద్రాన్ని తిలకించారు. వారి వెంట సాగర్ ప్రాజెక్టు ఇన్‌చార్జి ఎస్ఈ మల్లిఖార్జున్‌రావు ఉన్నారు.

# పహల్గాంలో ఉగ్రదాడి అమానుషం

### డిఎస్పి శ్రీధర్ రెడ్డి

**వేద న్యూస్, కోదాడ :**




జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా కోదాడ పట్టణంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ (ఐవివో) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ తీసి అమరులైన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. అనంతరం ఉగ్రవాదం, మతోన్మాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పహల్గాం లో సామాన్య ప్రజలపై ఉగ్రవాదులు జరిపిన దాడి అమానుషం అన్నారు. దేశ ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుండా మధుసూదన్ రావు, పి ఆర్ ఓ ఎస్ రమేష్, పాట్రన్స్ గుండపునేని నాగేశ్వరరావు, జగనీ ప్రసాద్, సెక్రటరీ ఉపేందర్, ట్రెజరర్ కె వెంకన్న, రహీం, గుండెపంగు రమేష్, హిందువులు, ముస్లిం సోదరులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఉగ్రదాడి అమరులకు నివాళులు

జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా కోదాడ పట్టణంలో ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై బస్టాండ్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ తీసి అమరులైన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి బడుగుల సైదులు, పంది తిరపయ్య, ముత్తవరపు రామారావు, హరికిషన్, సలీం షరీఫ్, నరసింహారావు, ఉదయగిరి,ఖాజా మియా, జానకిరామ్, బాబు, జి ఎల్ ఎన్ రెడ్డి, గోదేశీ రామారావు, రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి నిరసనగా కోదాడ పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్లు నిరసన తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ తీసి అమరులైన భారత పౌరుల ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. అనంతరం ఉగ్రవాదం, మతోన్మాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు.

## వాణిజ్య శాస్త్ర పరభాషా నిఘంటువు తయారీపై ముగిసిన చర్చ

**వేద న్యూస్, హైదరాబాద్ :**



వాణిజ్య పరభాషా నిఘంటువు (ఇంగ్లీష్-హిందీ-తెలుగు) తయారీకి సంబంధించి గవర్నమెంట్ సిటీ కళాశా ల (స్వయం ప్రతిపత్తి), వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యం లో నిర్వహించిన ఐదు రోజుల నిపుణుల సమావేశం నేడు విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశం ఏప్రిల్ 21 నుండి 25 వరకు నిర్వహించబడింది. ఇది కేంద్ర ప్రభు త్వం, విద్యాశాఖకు చెందిన కేంద్ర శాస్త్రీయ మరియు సాంకేతిక పదబంధాల సంస్థ సహకారంతో జరగడం విశేషం. వాణిజ్య శాస్త్రం, తెలుగు భాషా రంగాల నుండి ఎనిమిది మంది నిపుణులు ఈ సమావేశంలో పాల్గొని, వాణిజ్య శాస్త్ర విభాగానికి చెందిన 3,835 సాంకేతిక పదాలకు తెలుగు సమానార్థకాలను అభివృద్ధి చేయడంలో విశేష కృషి చేశారు. ఈ నిపుణుల కమిటీలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి కామర్స్ డీన్ ప్రొఫెసర్ రవి ఆకుల, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి కామర్స్ ప్రొఫెసర్ ఎస్. కవితా దేవి, డా.బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ నుండి కామర్స్ ప్రొఫెసర్ రవీంద్రనాథ్ సోలమన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇబ్రహీంపట్నం నుండి కామర్స్ అధ్యాపకులు డా.ఎన్.సురేష్, ప్రభుత్వ సిటీ కళాశాల కామర్స్ అధ్యాపకులు డా.ఎస్.ఝాన్సీ రాణి కామర్స్ నిపుణులు గా పాల్గొనగా డా.జె.నీరజ, డా.కోయి కోటేశ్వరరావు తెలుగు నిపుణులుగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి వాణిజ్య విభాగ అధ్యక్షులు డా. మల్లికార్జున రావు, కన్వీనర్‌గా నిర్వహించగా న్యూఢిల్లీ ప్రతినిధిగా, సమన్వయకర్తగా డా.ఇందర్‌దీప్ సింగ్, వ్యవహరించారు. ఈ సమావేశాన్ని ఏప్రిల్ 21న కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ ఆవిష్కరించగా, ఏప్రిల్ 22న ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి ఆన్‌లైన్ ద్వారా నిపుణులతో చర్చించారు. సభలో పాల్గొన్న నిపుణులు ఈ కార్యక్రమంలో భాగమవడం గొప్ప అవకాశమని తమ సంతోషాన్ని వెల్లడించారు. వాణిజ్య సాంకేతిక పదాలకు తెలుగు అనువాదాలు సిద్ధం చేయడం ద్వారా ప్రాంతీయ భాషలో విజ్ఞానం వినియోగదారులకు మరింత చేరువ కావడం ఒక గొప్ప ముందడుగు అని వారు అభిప్రాయపడ్డారు.



## ఘనంగా డైమండ్ జ్యువెలర్స్ షోరూం ప్రారంభం

**వేద న్యూస్, సుర్యాపేట ప్రతినిధి:**

సరికొత్త మోడల్స్, అద్భుతమైన డిజైన్లతో నూతనంగా ఏర్పాటు చేసిన డైమండ్ జ్యువెలర్స్ షోరూంను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఆదరించాలని డైమండ్ జ్యువెలర్స్ ప్రొప్రైటర్లు తెడ్ల పురుషోత్తం, పోలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులో సీఎంఆర్ షాపింగ్ మాల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డైమండ్ జ్యువెలర్స్ గోల్డ్, డైమండ్స్, అండ్ సిల్వర్ ఆభరణాల షోరూంను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపెద్ద నగరాలకు వెళ్లకుండా సూర్యాపేట పట్టణంలోనే సరికొత్త మోడల్స్, అద్భుతమైన డిజైన్లతో మన్నికైన ధరతో అందించేందుకు డైమండ్ జ్యువెలర్స్‌ను ప్రారంభించినట్లు తెలిఏరు. సూర్యాపేటలో మొట్టమొదటిసారిగా బంగారు ఆభరణముల కొనుగోలుపై ఉచిత ఇన్సూరెన్స్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.దీని వల్ల బంగారు ఆభరణాలకు ఊహించని నష్టం, దొంగతనం జరిగినప్పుడు మరింత భద్రత లభిస్తుందన్నారు. తమ షోరూమ్ నందు కొనుగోలు చేసిన ఆభరణాలకు అత్యాధునిక క్యారెట్ మీటర్ ద్వారా ప్యూరిటీ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు చెప్పారు. బంగారు ఆభరణాల కొనుగోలు కలలను నిజం చేసేందుకు ప్రతినెల కొంత మొత్తం పొదుపు చేసేలా సేవింగ్స్ స్కీమ్ కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. డైమండ్ జ్యువెలరీస్‌కు వినియోగదారుల నమ్మకమే అతిపెద్ద చిహ్నమని అన్నారు.డైమండ్ జ్యువెలర్స్ సేవలను అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్, వనమా వెంకన్న, తెడ్ల ప్రభాకర్, అఖిల్, పవన్,ఉమా, రుక్మిణి, అనురాధ,పల్లవి, దివ్య, మమత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలి

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



బిఆర్ఎస్ పార్టీ పగ్గాలు బీసీలకి ఇస్తామని ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభలో కెసిఆర్ ప్రకటించాలని బీసీ సంక్షేమ సం ఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 2001లో ఆవిర్భ వించింది. ఏప్రిల్ 27వ తేదీ నాటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందనీ ఈ 25 ఏళ్లుగా టిఆర్ఎస్ పుట్టుక నుంచి నేటి వరకు ఒకే సామాజిక వర్గానికి సంబంధించిన వాళ్ళు అదేవిధంగా పిడికెడు శాతం కూడా లేనటువంటి అరశాతం లేనటువంటి వెలమ సామాజిక వరా ్గనికి సంబంధించిన వాళ్లే పార్టీ అధ్యక్ష పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి అవకాశం వస్తే రెండు సార్లు వారే అనుభవించారన్నారు. భవిష్యత్తులో ఒకవేళ కెసిఆర్ అధ్యక్ష బాధ్యతల నుండి తప్పుకుంటే మళ్లీ కేటీఆర్ అధ్యక్షులవుతారే తప్ప ఒక బీసీ ఎస్సీ,ఎస్టీ మైనార్టీ అవుతారా అని లింగం గౌడ్ ప్రశ్నించారు. బీసీలకు టిఆర్ఎస్ పార్టీ పగ్గాలు ఎందుకు ఇవ్వరని మేము అడుగుతున్నాం. కనీసం బీసీలకు భవిష్యత్తులో బీసీ ముఖ్యమంత్రి ఇస్తామని గాని బీసీలకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇస్తామని గాని బీసీలకు కనీసం వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తామని గాని ప్రకటించి తమ చిత్తశుద్ధి చాటుకోవాలని ఆయన కోరారు. బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, మహేష్ గౌడ్,ఎస్పి నాయుడు, శంకర్, మధు, శరత్, సురేష్,అంజి, కృష్ణ, నాగార్జున, వెంకటేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ఐఎన్టీయూసీ జిల్లా కమిటి ఎన్నిక

**వేద న్యూస్,ఎన్టీపీసీ జ్యోతి నగర్:**

పెద్దపల్లి జిల్లా ఐన్టీయూసీ యూనియన్ నూతన కమిటి ని ఆ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ,ఎన్బీసీ మెంబర్ బాబర్ సలీం పాష,జిల్లా ప్రెసిడెంట్ భూమళ్ళా చందర్ నేతృత్వంలో శుక్రవారం ఎన్నుకొన్నారు.వైస్ ప్రెసిడెంట్స్ నీరటి శంకర్,మేకల సతీష్,జనరల్ సెక్రెటరీ వంగల విజయ్ మోహన్,డిప్యూటి జనరల్ సెక్రటరి లు కుల్ల వేంకటేశ్వర్లు,కొల్ల కనుకయ్య,జునుతుల సమ్మిరెడ్డి,మల్లరాపు కొంరయ్య,ట్రెసరర్ సంగా సురేందర్,జాయింట్ సెక్రటరీలు నయీం పాష,బొద్దున శ్రీనివాస్,ఎండీ జమీల్,కంది రవిందర్,ఆర్గనైజర్ సెక్రటరీలు బానోత్ ఆనంద్,మేకల సురేష్,జెల్లా అంజనేయులు,ఈదునూరి శంకర్,సెక్రటరీసు జీ రవి,ఎండీ యూకుబ్,అరకుటి రాయమల్లు యాదవ్,బొడ్డు సాగర్,వర్కింగ్ కమిటి మెంబర్స్ ఎస్ కె సల్మాన్ పాష,కొమ్ము శ్రావన్ ను ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లాలోని వివిధ రంగాలలోని కార్మికులు ఐన్టీయూసి యూనియన్ వెంట ఉన్నారన్నారు.జిల్లా లోని కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు యూనియన్ కృషి చేస్తుందన్నారు.యూనియన్ పిలుపు మేరకు కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో నూతన కమిటి,నాయకులు తది తరులు ఉన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

మీరు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ షేక్ జానీమియా, అడిషనల్ జనరల్ సెక్రెటరీ తంగెళ్ల జితేందర్ రెడ్డి, ఇంజనీర్ జేఏసీ చైర్మన్ పాండు నాయక్,డిప్యూటీ సెక్రెటరీ జనరల్ దున్న శ్యామ్, కో చైర్మన్లు వీరన్న, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ లక్కపాక ప్రవీణ్, జహంగీర్, జేసి జాయింట్ సెక్రెటరీ డి స్వప్న, సిటీవో డిపార్ట్మెంట్ చైర్మన్ రవీందర్ బాబు, నాయిని ఆకాష్ వర్మ, ఎం సైదులు, బి వెంకన్న, సతీష్, రవి, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

సభ్యులందరికి ఏకాభిప్రాయంతో మండల కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సజ్జల నాగిరెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేసే కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మండలంలో బిజెపి పార్టీని మరింత పటిష్టం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొమ్మకంటి నరసింహ, మండల నాయకులు రాంరెడ్డి, పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కడియం సైదులు, దారమళ్ల నాగరాజు, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, బాల్నే కృష్ణారెడ్డి, రాచకొండ దశరథ, వీరబోయిన సైదులు, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073